# రెచ్చిపోతున్న కల్తీ మాఫియా

- ఐస్‌క్రీమ్‌లు, బన్నులు, కేక్‌లు ఏదీ వదలట్లేదు



**టీ మీడియా, మార్చి 26, హైదరాబాద్ బ్యూరో :**
హైదరాబాద్‌లో కల్తీ మాఫియా రెచ్చిపోతోంది. కొందరు వ్యాపారులు లాభార్జనే ధ్యేయంగా అపరిశుభ్ర వాతావరణంలో నాసిరకంగా ఆహార పదార్థాలు తయారు చేసి, ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. అల్లం నుంచి మొదలుపెడితే పిల్లలు తినే ఐస్‌క్రీమ్, బన్నులు, కేక్‌ల వరకు కల్తీ చేసిన ఘటనలు బయటపడుతుండటం కలకలం రేపుతోంది.

**కల్తీ ఫుడ్ కంపెనీపై అధికారుల దాడి**
హైదరాబాద్ ప్రజలు తినే ప్రతి పదార్థాన్ని దుండగులు కల్తీమయం చేస్తున్నారు. తాజాగా కాటేదాన్ ప్రాంతంలో కల్తీ పదార్థాలు తయారు చేస్తున్న ఫుడ్ కంపెనీపై అధికారులు దాడి చేశారు. మధురై మీనాక్షి ఫుడ్ కంపెనీలో హానికర రసాయనాలతో పిల్లలు తినే బన్నులు, కేకులు తయారు చేస్తున్నట్టు గుర్తించారు. కుళ్లిపోయిన కోడి గుడ్లు, కెమికల్ పౌడర్లు ఉపయోగిస్తూ, అపరిశుభ్ర వాతావరణంలో వీటి తయారీ జరుగుతున్నట్లు గుర్తించారు. ముగ్గురు నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

**హానికరమైన పదార్థాలతో ఐస్‌క్రీమ్‌లు**
రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నకిలీ ఐస్‌క్రీమ్ తయారీ కేంద్రంలో టాస్క్ ఫోర్స్ పోలీసులు తనిఖీలు నిర్వహించారు. జై భోలేనాథ్ ఐస్‌క్రీమ్ పేరుతో నకిలీ ఐస్‌క్రీమ్ పార్లర్ నడుపుతున్నట్లు గుర్తించారు. ఆరోగ్యానికి హానికరమైన పదార్థాలు, వివిధ రకాల కలర్స్, క్రీములు ఉపయోగించి ఐస్‌క్రీమ్ తయారు చేస్తున్న కేంద్రాన్ని సీజ్ చేశారు. అసలు జై భోలేనాథ్ ఐస్‌క్రీమ్ సంస్థ మంచి నాణ్యతతో ఉత్పత్తులు అందిస్తుండగా, అదే పేరుతో నకిలీ ఐస్‌క్రీమ్స్ అమ్ముతూ వినియోగదారులను మోసం చేస్తున్నారని పోలీసులు తెలిపారు. ఈ విషయంపై భోలేనాథ్ ఐస్‌క్రీమ్ ప్రతినిధులు కూడా ఫిర్యాదు చేశారు.

**గోడౌన్లపై ఆకస్మిక దాడులు**
హైదరాబాద్‌లో నకిలీ అల్లం-వెల్లుల్లి మిశ్రమం తయారు చేస్తున్న ముఠా గుట్టును టాస్క్‌ఫోర్స్ పోలీసులు బట్టబయలు చేశారు. అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రాజేంద్రనగర్ ఎం.ఎం.పహాడీలో ఉన్న గోడౌన్లపై ఆకస్మిక దాడులు నిర్వహించి ముగ్గురు సోదరులను అరెస్ట్ చేశారు.

**ముగ్గురు నిందితులను అరెస్ట్**
నిందితులు శాంటిక్ యాసిడ్, ఎసిటిక్ యాసిడ్, సింథటిక్ ఫుడ్ కలర్ వంటి ప్రమాదకర రసాయనాలు కలిపి నకిలీ అల్లం-వెల్లుల్లి పేస్ట్ తయారు చేస్తున్నట్లు గుర్తించారు. ఈ పేస్ట్‌ను కిరాణా దుకాణాలు, కేటరింగ్ సర్వీసులకు సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. ముగ్గురు నిందితులను అరెస్ట్ చేశారు. వారి నుంచి రూ.3 లక్షల 50 వేల విలువైన 70 క్వింటాళ్ల నకిలీ అల్లం-వెల్లుల్లి మిశ్రమంతో పాటు రసాయనాలు స్వాధీనం చేసుకున్నారు.

**వైద్యులను సంప్రదించాలి**
కల్తీ ఆహారంలో ఈ-కొలి, ఇతర ప్రమాదకర బ్యాక్టీరియా ఉంటుంది. కల్తీ ఆహారం తీసుకున్న నాలుగైదు రోజులకు తీవ్ర జ్వరం, వాంతులు, కడుపు నొప్పి, టైఫాయిడ్? వంటి వ్యాధులు వ్యాపించే ప్రమాదముంది. ఇలాంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలి. వ్యాధులకు తగిన చికిత్స తీసుకోవాలి. బయటకు వెళ్లిన సందర్భాల్లో తీసుకునే ఆహారంలో రుచి, వాసన తేడా అనిపిస్తే వెంటనే ఆ పదార్థాలకు దూరంగా ఉండాలి. తినే పదార్థాల్లో కల్తీ జరిగినట్లు అనుమానం వస్తే వెంటనే గ్రేటర్? మున్సిపల్? అధికారుల దృష్టికి తీసుకెళ్లాలి. లేదా ఫుడ్? కంట్రోల్? అథారిటీ నంబరు 1800-11-2100కు కాల్? చేసి ఫిర్యాదు చేయాలి.

**ఈ జాగ్రత్తలు పాటించాలి**
ప్యాకింగ్? లేకుండా విక్రయించే ఆహార పదార్థాల విషయంలో కాస్త జాగ్రత్తగా వ్యవహరించాలి. ప్యాకెట్?పై ఫుడ్? కంట్రోల్? అథారిటీ నంబరును సరిచూసుకోవాలి.
పదార్థాలు చవకగా దొరుకుతున్నాయని ఎక్కడపడితే అక్కడ కొనొద్దు.
డబ్బాల్లో తెచ్చి పోసే పాలు, పెరుగు, ప్యాకింగ్? లేని పనీరు, నెయ్యితో జాగ్రత్త అవసరం. ప్లాస్టిక్? కవర్లలో ఎలాంటి లేబుళ్లు లేని వాటిని కొనడం శ్రేయస్కరం కాదు.
అల్లం, వెల్లుల్లి పేస్టులో కుళ్లినవి, రంగులను ఉపయోగిస్తున్నారు.
ఇంట్లో వండిన ఆహారంలోని వాసన, రుచిలో తేడా కన్పిస్తే వంట పదార్థాల్లో కల్తీ జరిగినట్లు గుర్తించాలి. చెడిపోయిన ఆహార పదార్థాలను చెక్ చేసుకుని దూరంగా పెట్టాలి.

## ఆడపిల్లపై దాడి ఘటనపై ప్రశ్నిస్తే అక్రమ కేసులు

- నిరసనగా పోలీస్ స్టేషన్ ముట్టడి



**టీ మీడియా, మార్చి 26, వనపర్తి బ్యూరో:**
వనపర్తి పట్టణంలోని అక్షర స్కూల్‌లో మైనారిటీ బాలికపై జరిగిన అత్యాచార ఘటనను ప్రశ్నించేందుకు వెళ్లిన నాయకులపై అక్రమ కేసులు నమోదు చేయడాన్ని నిరసిస్తూ పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. నందిమల్ల అశోక్, చీర్ల చందర్, మెకానిక్ శ్రీను సహా మరో ఆరుగురిపై కేసులు నమోదు చేసి అరెస్టు చేయడాన్ని ఖండిస్తూ, బి.ఆర్.ఎస్ నాయకులు గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్, పలుస రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో వేలాదిమంది పోలీస్ స్టేషన్ ముందు మెరుపు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, బాలికపై జరిగిన అత్యాచార ఘటనలో నిందితుడిని కాపాడేందుకు స్థానిక ఎమ్మెల్యే భారీ కుట్ర పన్నారని ఆరోపించారు. బాధితురాలికి న్యాయం చేయాలని అడిగిన వారిపైనే కేసులు పెట్టి అరెస్టు చేయడం అన్యాయమని మండిపడ్డారు. అక్రమంగా అరెస్టు చేసిన నాయకులను వెంటనే బేషరతుగా విడుదల చేయాలని, బాధిత బాలికకు ,ఆమె కుటుంబానికి ప్రభుత్వం తక్షణ న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఆందోళన కార్యక్రమంలో బీజేపీ నాయకులు రాజశేఖర్ గౌడ్, పెద్దిరాజు, కాగితాల లక్ష్మీనారాయణ, ఉంగ్లం తిరుమల్, మున్సిపల్ కౌన్సిలర్లు మురళి, సాగర్, శ్రీకర్ గౌడ్, చింటూ, సమద్, స్టార్ రహీం, హేమంత్ ముదిరాజ్, జోహార్ హుస్సేన్, సూర్యవంశం గిరి, యుగంధర్ రెడ్డి, చిట్యాల రాము, అలాగే సీపీఎం నాయకులు పరమేశ్వరాచారి, సీపీఐ నాయకుడు గోపాల్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## గ్యాస్ కోసం ఆటోవాలాల పాట్లు

- 3 కిలోమీటర్ల మేర క్యూ లైన్



**టీ మీడియా, మార్చి 26, ఆసిఫ్‌నగర్ :**
ఒకవైపు ప్రభుత్వం పెట్రోల్, గ్యాస్ సరిపడా అందుబాటులో ఉన్నాయని ప్రకటిస్తోంది. అయినప్పటికీ పెట్రోల్ బంకులు, గ్యాస్ స్టేషన్ల వద్ద రద్దీ మాత్రం తగ్గడం లేదు. ఈ క్రమంలోనే ఆసిఫ్‌నగర్--మల్లేపల్లి ప్రాంతంలో గ్యాస్ కోసం ఆటోలు భారీగా క్యూలో నిలుస్తూ సుమారు 3 నుంచి 4 కిలోమీటర్ల వరకు లైన్లు ఏర్పడటం స్థానికులను ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఇంధన కొరతపై వస్తున్న వదంతుల కారణంగా ప్రజలు ముందస్తు జాగ్రత్తగా ఎక్కువగా నింపించుకుంటుండటమే ఈ రద్దీకి కారణమని భావిస్తున్నారు.

**ఉదయం 6 గంటల నుంచి క్యూ లైన్?లోనే**
మరోవైపు శామీర్?పేట దత్తాత్రేయ భారత్ గ్యాస్ ఏజెన్సీ వద్ద ఉదయం నుంచి గ్యాస్ సిలిండర్లతో వినియోగదారులు క్యూ లైన్ కట్టారు. సుమారు 500కు పైగా సిలిండర్లతో వినియోగదారులు పడిగాపులు కాస్తున్నారు. గ్యాస్ బుకింగ్ చేసిన 20 రోజుల వరకు గ్యాస్ రాకపోవడంపై ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఉదయం 6 గంటల నుంచి క్యూ లైన్?లో వేచి ఉన్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై దత్తాత్రేయ ఏజెన్సీ డీలర్ చందు మాట్లాడుతూ ప్రజలు ఎవరు అందోళన చెందాల్సిన అవసరం లేదని, అందరికీ సరిపడా గ్యాస్ అందుబాటులో ఉందని తెలిపారు.

## ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఏర్పాటు



**టీ మీడియా, మార్చి 26, వనపర్తి బ్యూరో:**
వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ప్రజలకు ఉపశమనం కలిగించే ఉద్దేశంతో వనపర్తి పట్టణానికి చెందిన చిలుకూరు మణి కలెక్షన్ ఆధ్వర్యంలో మజ్జిగ, లస్సి, చలివేంద్రాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. వనపర్తి పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన ఈ చలివేంద్ర కేంద్రాలను మాజి కౌన్సిలర్ లక్ష్మీనారాయణ, జీఆర్ బ్రదర్స్ ప్రారంభించారు. చిలుకూరు మణి కలెక్షన్ నిర్వాహకులు గట్టు శశి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాదచారులు, కార్మికులు, వాహనదారులకు మజ్జిగ, లస్సి పంపిణీ చేసి వారి దాహార్తిని తీర్చారు. వేసవి కాలంలో అధిక ఉష్ణోగ్రతల కారణంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో చల్లటి మంచినీరు, మజ్జిగ వంటి శీతల పానీయాలను అందుబాటులో ఉంచడం జరుగుతోందని నిర్వాహకులు తెలిపారు. ప్రత్యేకంగా రహదారులపై ప్రయాణించే పాదచారులు, ఆటో డ్రైవర్లు, కూలీలు, రోజువారీ పనుల కోసం బయట తిరిగే కార్మికులకు ఈ చలివేంద్రాలు ఎంతో ఉపశమనం కలిగిస్తాయని పేర్కొన్నారు. ప్రతి ఏడాది చిలుకూరు మణి కలెక్షన్ నిర్వాహకులు ఈ చలివేంద్రాలను ఏర్పాటు చేయడం అభినందనీయమని స్థానికులు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్, యుగేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కన్యకాపరమేశ్వరి ఆలయంలో కల్యాణోత్సవం




**టీ మీడియా మార్చి 26పెబ్బేరు**
గురువారం పెబ్బేరు పట్టణంలోని కన్యకాపరమేశ్వరి ఆలయంలో సీతారాముల కళ్యాణాన్ని పురస్కరించుకొని గురువారం సాయంత్రం కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో కల్యాణానికి ముందు రోజు ఎదురుకోళ్ల ఘట్టం పురతన కాలం నుండి ఆచారంలో బాగంగా నిర్వహించబడుతుందని కన్యకాపరమేశ్వరి ఆలయసంఘం అధ్యక్షులు భీమీశెట్టి రాజేంద్ర ప్రసాద్ తేలిపారు పత్రిక మీడియా మిత్రులు ప్రజలు హాజరై స్వామి అమ్మవార్ల కృపకు పాత్రులు కాగలరని కోరారు.

## రాష్ట్రంలో పెట్టిన దిశ చట్టం ఎక్కడ



**టీ మీడియా, మార్చి 26, వనపర్తి బ్యూరో :**
దిశా పై అఘాయిత్యం చేసి చంపిన వాళ్లను చంపినట్లే చిన్నపిల్లలను అఘాయిత్యం చేస్తే అదే చట్టం ఉపయోగించాలి. చిన్న పిల్లపై అఘుయిత్యం చేస్తే, దాన్ని మరుగున పరచాలని చూసిన ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకోవాలని, అది దాచి పెట్టడానికి మూడు రోజులుగా ప్రయత్నం చేసిన స్కూలు యజమాన్యం పై కేసులు పెట్టాలని, అరెస్టు చేసిన వారిని వదిలి పెట్టాలని నిందితులను పట్టుకొని శిక్షించాలని ప్రజా సంఘాలు విజ్ఞప్తి చేశాయి. వెంటనే అరెస్టు చేసిన వారిని వదిలిపెట్టాలని డిమాండ్ చేశారు.

## రాములవారి కల్యాణోత్సవం



**టీ మీడియా, మార్చి 26, పెబ్బేరు :**
గురువారం పెబ్బేరు మండలంలోని సూగూరు సంస్థానం గ్రామంలో కోదండ రామాలయం పునః నిర్మాణ జరిగి పది వసంతాలు పూర్తియైన సందర్భాన వార్షికోత్సవం కన్నుల పండుగగా జరుపనున్నారు రేపు సీతరామయ్య కల్యాణం అనంతరం అన్న ప్రసాద వితరణ జరుగును గ్రామ ప్రజలందరు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందాలని అన్నారు శ్రీవారి సేవకులు సితార పెద్దికొట్ల వెంకటేశ్వర్లు తెలిపారు.

## రూ.2.19 లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చాం

- మంత్రి శ్రీధర్‌బాబు



**టీ మీడియా, మార్చి 26, హైదరాబాద్ బ్యూరో :**
దావోస్ పెట్టుబడులు, ఎంవోయూలపై విపక్షాల విమర్శలకు అసెంబ్లీలో ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు తీవ్రంగా స్పందించారు. రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకొస్తుంటే ఓర్వలేక విపక్షాలు విష ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. స్వార్థ రాజకీయాల కోసం చేస్తున్న ఈ తప్పుడు ప్రచారం రాష్ట్ర అభివృద్ధికి మంచిది కాదని హితవు పలికారు.

**ఐసోలేషన్‌లో ఉంటే పెట్టుబడులు రావు**
తన శాఖల్లో పూర్తి పారదర్శకతకు కట్టుబడి ఉన్నానని శ్రీధర్ బాబు తెలిపారు. ఇప్పుడే కాదు, భవిష్యత్తులో కూడా ఇదే విధానాన్ని కొనసాగిస్తానని చెప్పారు. ఎంవోయూలు, పెట్టుబడులు, కంపెనీలపై వైట్ పేపర్ విడుదలకు సిద్ధమని, అవసరమైతే షార్ట్ డిస్కషన్‌కు కూడా వెనకడుగు వేయబోమని స్పష్టం చేశారు. దావోస్ పర్యటనలపై జరుగుతున్న దుష్ప్రచారాన్ని ఖండించిన మంత్రి శ్రీధర్ బాబు వరల్డ్ ఎకానమిక్ ఫోరం వంటి వేదికలు రాష్ట్రానికి పెట్టుబడులు ఆకర్షించడంలో కీలకమని వివరించారు. ప్రపంచంతో అనుసంధానం లేకుండా ఐసోలేషన్‌లో ఉంటే పెట్టుబడులు రావని, పరిశ్రమలకు అనుకూల వాతావరణం, ప్రభుత్వ ప్రోత్సాహకాలు వివరించినప్పుడే పారిశ్రామికవేత్తలు ముందుకొస్తారని అన్నారు.

**తప్పుడు ప్రచారం చేస్తున్నారు**
ఎంవోయూలు కుదుర్చుకోవడం మాత్రమే కాకుండా, అవి గ్రౌండింగ్ కావడానికి సమయం పడుతుందని శ్రీధర్ బాబు తెలిపారు. ఈ విషయంపై అవగాహన లేకుండా కొందరు సభ్యులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. అయితే ప్రతి ఎంవోయూను భూమిపై అమలు చేయడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని, తమ నిబద్ధతపై ఎలాంటి సందేహం అవసరం లేదని స్పష్టం చేశారు. టైర్-2, టైర్-3 పట్టణాల్లో పారిశ్రామికాభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించామని మంత్రి చెప్పారు. పదేళ్ల తర్వాత ఎంఎస్‌ఎంఈ పాలసీ తెచ్చిన ఘనత తమ ప్రభుత్వానిదేనని అన్నారు. 'టీ-ఫైబర్' ద్వారా లాస్ట్ మైల్ కనెక్టివిటీని దేశానికి ఆదర్శంగా నిలిపామని, రాష్ట్రంలోని రైతు వేదికలు, ప్రభుత్వ కార్యాలయాలకు ఇంటర్నెట్ సౌకర్యం కల్పించామని వివరించారు.

**68,150 మందికి ప్రత్యక్ష ఉద్యోగాలు వచ్చాయి**
రాష్ట్రానికి మొత్తం రూ.2.19 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని మంత్రి శ్రీధర్? బాబు వెల్లడించారు. దావోస్ పర్యటనల్లో ప్రభుత్వం 44 ఎంవోయూలు కుదుర్చుకోగా, వీటి ద్వారా 68,150 మందికి ప్రత్యక్ష ఉద్యోగాలు లభించాయని అన్నారు. 2024 దావోస్‌లో 18 ఎంవోయూల ద్వారా రూ.40,232 కోట్ల పెట్టుబడులు, 2025 దావోస్‌లో 26 ఎంవోయూల ద్వారా రూ.1,78,950 కోట్ల పెట్టుబడులు వచ్చినట్లు వివరించారు. రూ.81,800 కోట్ల పెట్టుబడులతో 6 కంపెనీలకు భూములు కేటాయించగా, దీనివల్ల ప్రభుత్వానికి రూ.1,540 కోట్ల ఆదాయం సమకూరిందని చెప్పారు. మరో 3 కంపెనీలకు రూ.30 వేల కోట్ల పెట్టుబడుల కోసం భూములను గుర్తించినట్లు వెల్లడించారు. నిజామాబాద్ ఐటీ టవర్‌లో 11 కంపెనీలు కార్యకలాపాలు నిర్వహిస్తుండగా, 681 సీట్ల సామర్థ్యం కలిగిన ఈ టవర్‌లో ప్రస్తుతం 276 మంది ఉద్యోగులు పని చేస్తున్నారని

## 16ఏళ్లుగా కరెంట్, నీరు, మరుగుదొడ్లు లేవు

- ఎన్నికలను బహిష్కరించిన 50 కుటుంబాలు



**టీ మీడియా, మార్చి 26, తిరుచిరాపల్లి :**
తమిళనాడులో ఎన్నికల హడావుడి మొదలైంది. మరో 10 రోజుల్లో నామినేషన్ ప్రక్రియ కూడా మొదలుకానుంది. ఇప్పటికే ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల జాబితాను రాజకీయ పార్టీలు విడుదల చేశాయి. ఈ ఎన్నికల్లో ఎలాగైన గెలవాలని పార్టీలు తమ వ్యూహాలను రచిస్తున్నాయి. ఓటర్లను ఆకట్టుకునేందుకు పలు రకాల హామీలు ప్రకటిస్తున్నాయి. అయితే తిరుచిరాపల్లిలోని ఓ 50 కుటుంబాలు మాత్రం అసెంబ్లీ ఎన్నికలను బహిష్కరించాలని నిర్ణయించుకున్నాయి. పోలింగ్ తేదీ దగ్గర పడుతున్న సమయంలో ఆ కుటుంబాలు అసలెందుకు ఈ నిర్ణయం తీసుకున్నాయి? అందుకు గల కారణం ఏంటో ఈ కథనంలో తెలుసుకుందాం. తిరుచిరాపల్లిలోని నందవనం గ్రామానికి చెందిన 50కు పైగా కుటుంబాలు కలిసి ఈ కీలక నిర్ణయం తీసుకున్నాయి. గత 16 ఏళ్లుగా విద్యుత్, తాగునీరు, మరుగుదొడ్డు వంటి ప్రాథమిక సదుపాయలు లేకుండా జీవిస్తున్నారని, అందుకే రానున్న అసెంబ్లీ ఎన్నికలకు బహిష్కరించాలని ప్రకటించాయి. జాతీయ రహదారిని విస్తరించే సమయంలో తమ ఇళ్లను ఖాళీ చేయించి నందనవం గ్రామానికి తరలించారని, కానీ ఇక్కడ సదుపాయాలు ఏం లేవని వాపోతున్నారు. తమకు ఇంత వరకు విద్యుత్, నీరు, వ్యవసాయానికి మద్దుతు వంటి ప్రాథమిక అవసరాలు కల్పించలేదని నందవవం గ్రామనికి చెందిన స్థానికుడు తంగరాజ్? తెలిపాడు.

**వర్షాకాలంలో పాముల బెడద**
మరో స్థానికురాలు సరోజా కూడా ఇదే ఆవేదనను వ్యక్తం చేసింది. ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీలు హామీలు ఇస్తున్నప్పటికీ, వాటిని అమలు చేయడంలో విఫలమవుతున్నాయని తెలిపింది. 'గత 16 ఏళ్లుగా మేం కరెంట్, మరుగుదొడ్డు లేకుండా గుడిసెల్లో జీవిస్తున్నాం. ప్రతి ఎన్నికల సమయంలో అన్ని పార్టీలు హామీలు ఇస్తాయి. కానీ ఇప్పటివరకు ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చలేదు. విద్యుత్ లేకపోవడం వల్ల ముఖ్యంగా వర్షాకాలంలో పాములు వంటి ప్రమాదకర జీవులు ఇళ్లలోకి వస్తుంటాయి. సరైన వెలుతురు లేకపోవడం వల్ల మా ప్రాణాలు ప్రమాదంలో పడుతున్నాయి. ఇప్పటికీ ఎవరూ కనీస సదుపాయాలు కూడా కల్పించలేదు. అందుకే ఈసారి ఎన్నికలను బహిష్కరించాలని నిర్ణయించుకున్నాం' అని సరోజా వెల్లడించింది.

**తమిళనాడులో త్రిముఖపోరు**
తమిళనాడు అసెంబ్లీ పదవీకాలం మే 10న ముగియనుంది. మొత్తం 234 స్థానాలున్న తమిళనాడులో ఏప్రిల్ 23న ఒకే దశలో పోలింగ్ జరగనుంది. మే 4న ఓట్ల లెక్కింపు జరగనుంది. ఈ ఎన్నికల్లో అధికార డీఎంకే, కాంగ్రెస్ కలిసి పోటీ చేస్తుండగా, బీజేపీ- అన్నాడీఎంకే కలిసి బరిలోకి దిగుతున్నాయి. అధికార డీఎంకే కూటమిని ఢీకొనేందుకు అన్నా డీఎంకే, బీజేపీ సారథ్యంలోని విపక్ష కూటమి రెడీ అయింది. ఇక నటుడు నుంచి రాజకీయ నాయకుడిగా మారిన విజయ్ తన పార్టీ టీవీకే ఈ ఎన్నికల్లో తొలిసారిగా పోటీ చేయనున్నారు. ఒంటరిగానే బరిలోకి దిగనున్నారు. దీంతో ఈసారి ఎన్నికలు త్రిముఖ పోటీగా మారే అవకాశముంది.

## విద్యార్థినీలకు అజీమ్ ప్రేమ్ జీ స్కాలర్షిప్



**టీ మీడియా, మార్చి 26, వనపర్తి బ్యూరో :**
వనపర్తి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలకు చెందిన మొదటి సంవత్సరం విద్యార్థినీలకు అజీమ్ ప్రేమ్ జీ స్కాలర్షిప్ లభించడం విశేషంగా నిలిచింది. ఈ విద్యా సంవత్సరానికి సంబంధించి మొత్తం 9 మంది విద్యార్థినీలు ఈ ప్రతిష్టాత్మక స్కాలర్షిప్‌కు ఎంపికయ్యారు. ప్రతి విద్యార్థినికి సంవత్సరానికి రూ.30,000 చొప్పున ఆర్థిక సహాయం అందించ బడనుండగా, మొదటి విడతగా రూ.15,000 వారి వ్యక్తిగత బ్యాంకు ఖాతాల్లో జమ చేయబడింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి. ఈశ్వరయ్య విద్యార్థినీలను అభినందిస్తూ, ఈ స్కాలర్షిప్ వారికి ఉన్నత విద్యా భ్యాసంలో మరింత ప్రోత్సాహాన్ని అందిస్తుందని తెలిపారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్న ప్రతిభావంతులైన విద్యార్థులకు ఇటువంటి అవకాశాలు ఎంతో ఉపయోగకరమని ఆయన పేర్కొన్నారు. అలాగే ఇతర విద్యార్థినీలు కూడా ఇలాంటి అవకాశాలను వినియోగించుకొని తమ ప్రతిభను చాటుకోవాలని సూచించారు. కళాశాల తరఫున ఎంపికైన బి ఎ విద్యార్థినీలు జి. మేఘమాల, కే. దమయంతి, ఈ. మౌనిక, కే. స్పందన, ఏ రేణుక, ఈ పూజ, ఎస్. నందిని, బీకాం నుండి దీపిక, ఆల్ఫియా తహనీన్ ల కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ రామరాజు యాదవ్, డాక్టర్ దామోదర్ రెడ్డి, డాక్టర్ విష్ణుమూర్తి, డాక్టర్ సుష్మ, , డాక్టర్ సి. మన్నేశీ, డాక్టర్ . శ్రీనివాసులు పోతురాజు , డాక్టర్ పుష్ప డాక్టర్ జగదీశ్వరయ్య పాల్గొని విద్యార్థినిలను అభినందించారు.



## సాంప్రదాయాలుమార్గదర్శకాలు

- శ్రీ గాయత్రి ఎడ్యుకేషన్స్ చైర్మెన్

**టీ మీడియా, మార్చి 26, వనపర్తి బ్యూరో :**
కొల్లాపూర్ మండలంలోని సోమశిల గ్రామం శ్రీ వీర అభయ ఆంజనేయ స్వామి ధ్వజ స్తంభం ప్రతిష్ఠాపన కార్యక్రమంలోళరాష్ట్ర ప్రైవేట్ కళాశాలల సంఘం ఉపాధ్యక్షులు శ్రీ గాయత్రి ఎడ్యుకేషన్స్ చైర్మెన్ సురగౌని శ్రీనివాస్ గౌడ్ ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు పాల్గొన్నారు. అయన ధ్వజ స్తంభానికి నవగ్రహాలకు పూజలు చేశారు అనంతరం సురగౌని శ్రీనివాస్ గౌడ్ కి గ్రామ సర్పంచ్ కాటం వెంకటలక్ష్మి -ఆర్మీ వెంకటస్వామి, ఆలయ కమిటీ సభ్యులు, పూజారులు శాలువాతో సత్కరించి, ఆశీర్వచనం అందించారు. ఈ సందర్భంగా సురగౌని శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ సోమశిల శ్రీ వీర అభయ ఆంజనేయస్వామి దేవాలయంలో ధ్వజ స్తంభ ప్రతిష్ఠాపనకు రావడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఆ దేవుడి కృపా కటాక్షాలు అందరిపైనా ఉండాలని కోరుకున్నారు ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, యువకులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.




## జర్నలిస్ట్ కుటుంబానికి అనిల్ యువసేన అండ

- నివాళులర్పించి ఆర్థిక సహాయం

**టి మీడియా,మార్చి 26,ఎండపల్లి:**
కష్టాల్లో ఉన్నవారిని ఆదుకోవడమే నిజమైన సామాజిక బాధ్యతని చాటుతూ, జర్నలిస్ట్ కుటుంబానికి అనిల్ యువసేన అండగా నిలిచింది. జర్నలిస్టు జిలకర రమేష్ తండ్రి జిలకర లింగయ్య ఇటీవల మరణించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో గురువారం లింగయ్య దశదిన కర్మను పురస్కరించుకుని అనిల్ అన్న యువసైన్యం వ్యవస్థాపక అధ్యక్షుడు కల్వల అనిల్ హాజరై మృతునికినివాళులర్పించారు. లింగయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించిన అనంతరం,ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ మౌనం పాటించారు. ఈ సందర్భంగా శోకతప్త హృదయంతో ఉన్న కుటుంబ సభ్యులను కల్వల అనిల్ పరామర్శించి, వారికి ధైర్యం చెప్పారు. యువసేన తరపున రమేష్ కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు వీరమల్ల విద్యాసాగర్ రావు, జంగపల్లి సాగర్, గౌరీ ప్రభాకర్, రాజేశ్వర్ రావు తదితరులు పాల్గొని లింగయ్య మృతి పట్ల తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. సమాజ హితం కోసం నిరంతరం శ్రమించే జర్నలిస్టుల కుటుంబాలకు అండగా నిలిచిన అనిల్ అన్న యువసైన్యం ప్రతినిధులను పలువురు అభినందించారు.

# పెట్రోల్ కొరత.. ప్రజల వెత..

## పతాక స్థాయికి పెట్రోల్ సంక్షోభం

**టీ మీడియా, మార్చి 26, హైదరాబాద్ బ్యూరో :**
రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ సంక్షోభం పతాక స్థాయికి చేరుకున్నది. ప్రతి పెట్రోల్ బంకు ముందు ఆందోళనకర పరిస్థితులు నెలకొన్నాయి. ఎక్కడ చూసి నా పెట్రోల్, డీజిల్ కొరతనే. ఒక్క లీటర్ పెట్రోల్ కోసం వాహనదారులు యుద్ధం చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. మెజారిటీ పెట్రోల్ బంకుల్లో బుధవారం కూడా నో స్టాక్ బోర్డులే దర్శనమిచ్చాయి. అక్కడక్కడా పనిచేస్తున్న బంకుల్లో వాహనదారులు గంటల తరబడి భారీగా క్యూ కట్టారు. కొన్ని బంకుల వద్ద కిలోమీటర్ల మేర లైన్లు కనిపించాయి. ముఖ్యంగా జీ హెచ్ఎంసీ పరిధిలో ఇంధన కొరత కొట్టొచ్చినట్టు కనిపించింది. మేడ్చల్ నుంచి మెహిదీపట్నం వరకు, పటాన్‌చెరు నుంచి ఈసీఐఎల్ వరకు.. ఏ దిక్కున చూసినా వాహనదారులు పెట్రోల్, డీజిల్ కోసం తీ వ్ర ఇబ్బందులెదుర్కొన్నారు. రాష్ట్ర వార్తలుఓవైపు కరో నా పరిస్థితులు ఎదుర్కొనేందుకు మరోసారి సిద్ధంగా ఉండాలంటూ ప్రధాని మో దీ చేసిన వ్యాఖ్యలు, ఇంకోవైపు ఆయిల్ కంపెనీల ఆంక్షలు, షరతులు, మరోవైపు రాష్ట్ర ప్రభుత్వ పర్యవేక్షణలేమి వెరసి రాష్ట్రంలో ఒక్కసారిగా పెట్రోల్, డీజిల్ సంక్షోభం ఏర్పడింది. ఈ పరిస్థితులతో ఆందోళన చెందిన వాహనదారులు పెట్రోల్, డీజిల్ కోసం బంకులకు పరుగులు పెట్టారు. దీంతో బంకుల్లోని పెట్రోల్ నిల్వలు ఖాళీ కావడంతో నోస్టాక్ బోర్డులు దర్శనమిచ్చాయి. కొన్నిచోట్ల యాజమానులు బంకులను మూసివేశారు. ఇక తెరిచి ఉన్న బంకుల వద్ద వాహనదారులంతా ఎగబడ్డారు. కొన్ని చోట్ల క్యాన్లు, బాటిల్స్, స్టీల్ క్యాన్లలో పెట్రోల్ తీసుకెళ్లడం కనిపించింది. దీంతో పరిస్థితి **గందరగోళంగా మారింది.**

పోలీసుల పహారా, ఓన్లీ లిమిటెడ్ పెట్రోల్ కొన్ని పెట్రోల్ బంకుల్లో పరిస్థితులు అదుపు తప్పాయి. దీంతో పోలీసుల రంగప్రవేశం చేశారు. ప్రతి పెట్రోల్ బంకు వద్ద పోలీసుల పహారాలో విక్రయాలు చేపట్టారు. వీరితోపాటు సివిల్‌సప్లయ్ అధికారులు, తూనికలు, కొలతలశాఖ అధికారుల సైతం బంకుల వద్ద మానిటరింగ్ చేశారు. పెరిగిన డిమాండ్ నేపథ్యంలో పెట్రోల్ పంపిణీపై ఆంక్షలు విధించారు. బైకులు, కార్లలో ఫుల్ ట్యాంకు చేయడాన్ని నిలిపేశారు. బైక్‌కు రూ.200, కార్లకు రూ.1000 విలువైన పెట్రోల్, డీజిల్‌ను మాత్రమే పంపిణీ చేశారు.



### కట్టెల పొయ్యి మీద వంట చేసుకోవాలి

వంట గ్యాస్, పెట్రో ఉత్పత్తుల కొరత నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఢిల్లీలో మంగళవారం జరిగిన ఓ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డిని ఓ మీడియా ప్రతినిధి.. 'పశ్చిమాసియాతో పాటు రష్యా-ఉక్రెయిన్ యుద్ధం వల్ల ప్రపంచంతోపాటు భారతదేశానికి పెద్ద సవాలు ఎదురైంది. తెలంగాణ రాష్ట్రంలో ఈ విపత్తును ఎదుర్కొనేందుకు మీరు చేపట్టనున్న కార్యాచరణ ఏమిటి?' అని ప్రశ్నించారు. దీనిపై సీఎం స్పందిస్తూ.. 'గ్యాస్, పెట్రోల్ కొరత తీవ్రమవుతున్నందున ఇతిహాసాల్లో మాదిరిగా సూర్యభగవానుడిని ప్రార్థించి.. రాళ్లతో కొట్టుకుని అగ్గి పుట్టించి పొయ్యి వెలిగించుకుని వంట చేసుకుని తినేందుకు ప్రజలు సిద్ధం కావాల్సిందే..' అని వ్యాఖ్యానించారు. సీఎం స్థాయి వ్యక్తి ఇంత నిర్లక్ష్యంగా, ప్రజల ఇబ్బందులను అవహేళన చేస్తూ వ్యాఖ్యలు చేయడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

### పైసలు కడితేనే సరఫరా.. డీలర్లపై కంపెనీల ఆంక్షలు

ప్రస్తుత పెట్రో సంక్షోభానికి సరఫరా కంపెనీల అనాలోచిత నిర్ణయాలు సైతం కారణమనే విమర్శలు వినిపిస్తున్నాయి. మొన్నటి వరకు క్రెడిట్(రుణం) విధానంలో బంకులకు పెట్రోల్, డీజిల్ సరఫరా చేసిన కంపెనీలు ఉన్నపళంగా ఆ విధానాన్ని ఎత్తేశాయి. క్రెడిట్ విధానాన్ని పూర్తిగా రద్దు చేసి అడ్వాన్స్ పేమెంట్ విధానాన్ని అమలులోకి తెచ్చాయి. లోడ్ కావాలంటే డీలర్లు ముందుగానే డబ్బులు చెల్లించాలని అంటున్నాయి. దీంతో ఆ బంకులకు కంపెనీలు సరఫరా నిలిపేయడంతో అవి మూతపడ్డాయి. దీనిపై ప్రస్తుతం ఆయిల్ కంపెనీలు వెనక్కి తగ్గాయని, మళ్లీ క్రెడిట్ విధానంలో సరఫరాకు అంగీకరించాయని అధికారులు తెలిపారు.

## ప్రతి మండల కేంద్రానికి ఆర్టిసి బస్సుల సౌకర్యం

- రవాణా శాఖతో ప్రత్యేక సమావేశంలో ఎమ్మెల్యే మేఘారెడ్డి



**టీ మీడియా, మార్చి 26, వనపర్తి బ్యూరో :** వనపర్తి నియోజకవర్గంలోనీ ప్రతి గ్రామానికి ఆర్టిసి బస్సు సౌకర్యం కల్పించేందుకు వనపర్తి ఆర్టిసి డిపోకు కొత్తగా 20 అర్టిసి బస్సులు కావాలని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి కోరారు. గురువారం రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధ్యక్షతన అసెంబ్లీ హాల్ 1 లో నిర్వహించినా ప్రత్యేక సమావేశంలో పలువురు ఎమ్మెల్యేలు ఆర్టిసి యాజమాన్యం, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేఘా రెడ్డి మాట్లాడుతూ వనపర్తి పట్టణంలోని ఆర్టీసీ డిపో బస్టాండ్ వైపు రోడ్డులో డిపో గోడలకు అనుసంధానంగా ఉన్న చిరు వ్యాపార సముదాయాలను, వెనకాలకు జరిపి కట్టుకునే విధంగా చేసి రోడ్డు వెడల్పుకు ఆర్టీసీ డిపో యాజమాన్యం సహకరించాలని ఎమ్మెల్యే కోరారు. వనపర్తి జిల్లా కేంద్రంలో 20 ఎకరాలలో కొత్త బస్ డిపో నిర్మించనున్నట్లు ఆయన తెలిపారు. ప్రస్తుతం ఉన్న పాత డిపో స్థలంలో పట్టణ అభివృద్ధిని కాంక్షిస్తూ అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. వనపర్తి డిపోకు కొత్తగా 20 బస్సులను మంజూరు చేయాలని మంత్రిని కోరారు. వనపర్తి పట్టణంలో రెండు మినీ బస్సులను (సిటీ బస్సు మాదిరిగా) ఏర్పాటు చేయాలని దీంతో వనపర్తి లోని విద్యార్థులకు వ్యాపారస్తులకు ఉద్యోగులకు ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. వనపర్తి నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుంచి ఆయా మండల కేంద్రాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించినట్లు ఆయన తెలిపారు. పెబ్బేరు నుంచి కొల్లాపూర్ వయా యాపర్ల గుమ్మడం, గుమ్మడం తండా, చిన్న గుమ్మడం కలుపుతూ ఉదయం, సాయంత్రం బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే కోరారు. వనపర్తి నుంచి వయా మానాజిపేట్ మహబూబ్నగర్కు నాలుగు ట్రిప్పులు అదనంగా బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. వనపర్తి - పెద్దమందడి మండల కేంద్రానికి షటిల్ బస్ ఏర్పాటు చేసి రోజు పది ట్రిప్పులు తిరిగేలా చూడాలన్నారు. వనపర్తి జిల్లా రోడ్డు ట్రాన్స్పోర్ట్ కార్యాలయానికి నూతన భవన నిర్మాణం కోసం అప్పయ్యపల్లి దగ్గర కేటాయించిన స్థలంలో వెంటనే కార్యాలయ నిర్మాణం చేపట్టాలని ఎమ్మెల్యే కోరారు. అదేవిధంగా వనపర్తి, పెబ్బేరు పట్టణాల్లోని ఆర్టీసీ బస్టాండ్లలో నిర్మించనున్న జజ బెడ్ లకు సంబంధించి వనపర్తి బస్టాండ్ కు 2.50 కోట్లు మంజూరు అయి ఉన్నాయని, అదేవిధంగా పెబ్బేరు బస్టాండ్ లోని సిసి బెడ్ నిర్మాణా నికి రూ. 1. 20 కోట్ల రూపాయలు మంజూరై ఉన్నాయని వెంటనే పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కోరారు.



## బాలిక పైన జరిగిన సంఘటన దురదృష్టకరం

- జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చీర్ల జనార్ధన్ సాగర్

**టీ మీడియా, మార్చి 26, వనపర్తి బ్యూరో :** ఈనెల 23వ తేదీన ప్రైవేట్ స్కూల్లో చదువుతున్న బాలిక పైన జరిగిన సంఘటన దురదృష్టకరం వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చీర్ల జనార్ధన్ సాగర్ అన్నారు. ఇట్టి ఘటనను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నాం ఇట్టి ఘటనకు పాల్పడిన ఎవరైనా, ఎంత పెద్ద వారైనా కఠినంగా చట్టపరమైన చర్యలు తీసుకొని శిక్షించాలి. ఇట్టి విషయం బుధవారం సాయంత్రం ఎమ్మెల్యే మేఘారెడ్డి దృష్టికి వస్తే ఎమ్మెల్యే సంబంధిత పోలీస్ అధికారులకు వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి అని చెప్పడం జరిగింది. ఆ క్రమంలో కొందరు అతి ఉత్సాహం చూపించి స్కూల్ కు సంబంధించిన ఆస్తులు ధ్వంసం చేయడం, దాడి చేయడం, అక్రమంగా వారి స్కూల్ ఆవరణలోకి ప్రవేశించి వారిని భయభ్రాంతులకు గురి చేశారని స్కూల్ యాజమాన్యం ఫిర్యాదు మేరకు కొందరిని పోలీసులు అరెస్టు చేస్తే అట్టి అరెస్టును ఎమ్మెల్యే చేయించారు అని నిరాధారమైన ఆరోపణలు చేయడం ఎంతవరకు సమంజసం. సదరు వ్యక్తులు వారి పార్టీ మనుగడ కోసం ప్రజలలో దుష్ప్రచారం చేయడమే కాకుండా శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డిపై ఆరోపణలు చేసినంత మాత్రాన అబద్ధం నిజం కాకుండా పోదు ప్రజాస్వామ్య బద్దంగా కార్యక్రమాలను చేయాలని, దౌర్జన్యం మైనటువంటి పనులు చేయకూడదని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గంధం శర్వాంద, వనపర్తి అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోర్డినేటర్ గడ్డం వినోద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు జానకి రాములు పాల్గొన్నారు.



## మున్సిపాలిటీ భవనానికి స్థల పరిశీలన

**టీ మీడియా,మార్చి 26, ఆత్మకూరు :** తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి ఆదేశానుసారం మున్సిపల్ చైర్ పర్సన్ గోపాల నాగమణి రాజేష్ మున్సిపల్ వైస్ చైర్మన్ నల్గొండ శ్రీనివాసులు , మున్సిపల్ కమిషనర్ చికిని శశిధర్ , ఎమ్మార్వో జీ.కే.మోహన్ , మార్కెట్ కమిటీ చైర్మన్ ఎశీ.డి.రహమతుల్లా ఆధ్వర్యంలో ఆత్మకూర్ మున్సిపాలిటీ నూతన భవనం కోసం స్థల పరిశీలన చేశారు. అతి త్వరలో నూతన మున్సిపల్ భవనం నిర్మాణం కోసం పనులు చేపడుతామని నూతన భవనం నిర్మించి ఆత్మకూరు పట్టణం ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఆత్మకూర్ మున్సిపాలిటీని అభివృద్ధిని చేసుకుందామని ఇట్టి అభివృద్ధి కార్యక్రమానికి అందరూ సహకరించాలని కోరుతూ ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆర్ పరమేశ్, జిల్లా కార్యదర్శి తులసిరాజ్ యాదవ్ వార్డు కౌన్సిలర్లు కోట్ల తిరుపతి , చెట్ల లలిత రాజు , శంకరమ్మ బాలరాజు , దండు శ్రీనివాసులు, పుల్లరి భరత , జిందే జ్యోతి శ్రీనివాస్ , సద్దాల తులసి వెంకట్రాములు , జుబేధా భేగం , వర్క్ ఇన్స్పెక్టర్ మహేష్ , టౌన్ ప్లానర్ మోహన్ సాగర్ , మున్సిపల్ ఉద్యోగులు పాల్గొన్నారు.



## రోడ్డు వైన్డింగ్ 33 ఫీట్ల మార్క్

**టీ మీడియా మార్చి 26, ఆత్మకూర్:** వనపర్తి జిల్లా ఆత్మకూరు పట్టణంలో మున్సిపల్ చైర్ పర్సన్ గోపాల నాగమణి రాజేష్ మున్సిపల్ వైస్ చైర్మన్ నల్గొండ శ్రీనివాసులు , మున్సిపల్ కమిషనర్ చికిని శశిధర్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎశీ.డి.రహమతుల్లా లు ఆత్మకూరు అభివృద్ధికి సహకరించాలని కోరుతూ ఆత్మకూర్ గాంధీ చౌరస్తా టు పి జె పి క్యాంప్ వరకు రోడ్డు ఇరువైపులా ఉన్న షాపులకు 33 ఫీట్లకు మార్కింగ్ ఇస్తూ రోడ్డు వైండింగ్ పనులు చేపడతామని ఆత్మకూరు పట్టణం ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఆత్మకూర్ మున్సిపాలిటీని అభివృద్ధిని చేసుకుందామని ఇట్టి అభివృద్ధి కార్యక్రమానికి అందరూ సహకరించాలని కోరుతూ ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆర్ పరమేశ్ , జిల్లా కార్యదర్శి తులసిరాజ్ యాదవ్ వార్డు కౌన్సిలర్లు కోట్ల తిరుపతి , చెట్ల లలిత రాజు , శంకరమ్మ బాలరాజు , దండు శ్రీనివాసులు , పుల్లరి భరత , జిందే జ్యోతి శ్రీనివాస్ , సద్దాల తులసి వెంకట్రాములు , జుబేధా భేగం , వర్క్ ఇన్స్పెక్టర్ మహేష్ , టౌన్ ప్లానర్ మోహన్ సాగర్ , మున్సిపల్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ రాంబాబు పోరాటానికి బీఎస్పీ మద్దతు

- ప్రభుత్వం వెంటనే జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి
- బీఎస్పీ మండల ప్రధాన కార్యదర్శి బొడ్డు బాబురావు
- జర్నలిస్ట్ యూనియన్ లు ఇళ్ల స్థలాల పోరాటానికి మద్దతుగా రావాలి
- వర్కింగ్ జర్నలిస్ట్ అందరూ ఐకమత్యంతో పోరాడి ఇళ్ల స్థలాలు సాధించుకోవాలి



**టీ మీడియా, మార్చి 26, ఖమ్మం:** అర్హులైన జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు ఇవ్వాలని గత పదకొండు రోజులుగా రిలే నిరాహార దీక్ష చేపట్టిన సీనియర్ జర్నలిస్ట్ కొరకొప్పుల రాంబాబుకు బహుజన్ సమాజ్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామని ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండల ప్రధాన కార్యదర్శి బొడ్డు బాబురావు అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో రిలే నిరాహార దీక్ష చేస్తున్న జర్నలిస్ట్ రాంబాబును గురువారం కలిసి బొడ్డు బాబురావు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా బొడ్డు బాబురావు.. కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయిస్తామని తన మేనిఫెస్టోలో పెట్టిందని గుర్తు చేశారు. అదేవిధంగా ఖమ్మంలో ప్రభుత్వం ఏర్పడక ముందే ఇళ్ల స్థలాలు, ఇండ్లు కట్టించి ఇస్తామని మంత్రి పొంగిలేటి శ్రీనివాసరెడ్డితో పాటు మిగతా ఇద్దరు మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, భట్టి విక్రమార్క లు ఇచ్చిన హామీలను కూడా ఆయన గుర్తు చేశారు. కానీ జర్నలిస్టులకు మాత్రం ఇళ్ల స్థలాల కాలయాపన జరుగుతూనే ఉందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం 23.02 ఎకరాల భూమిని జర్నలిస్టులకు కేటాయించినప్పటికీ ఈ ప్రభుత్వం ఇవ్వడానికి, ఇచ్చిన హామీని నిలబెట్టుకోవడానికి జాప్యం చేస్తుందని విమర్శించారు. జర్నలిస్టులకు కేటాయించిన ఇళ్ల స్థలాల భూమిలో ప్రభుత్వ భూమి పేరుతో బోర్డు పెట్టి ఆ మంత్రే కబ్జా చేస్తున్నాడా అనే అనుమానాన్ని కూడా వ్యక్తం చేశారు. అలా చేయకపోతే జర్నలిస్టులకు ఎప్పుడో కేటాయించే వారని పేర్కొన్నారు.

న్యాయబద్ధంగా వారికి కేటాయించిన ఇళ్ల స్థలాలను ఇప్పించాలని, అర్హత కలిగిన జర్నలిస్టులందరికీ న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. గత నాలుగు సంవత్సరాలుగా అక్రిడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డుల ఆలస్యం ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనమన్నారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకోకపోతే రేపటి భవిష్యత్తు ప్రశ్నార్థకమే అన్నారు. వాడుకొని పదే పదే హామిలిచ్చి జర్నలిస్టులను మోసం చేస్తే గత ప్రభుత్వానికి పట్టిన గతే పడుతుందని విమర్శించారు. భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఇప్పటికైనా జర్నలిస్ట్ రాంబాబు చేస్తున్న నిరాహార దీక్షకు మద్దతు తెలిపి జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చి, ఇచ్చిన అమలు చేయాలని ఖమ్మం జిల్లా మంత్రులను కోరారు. గత పదకొండు రోజులుగా రిలే నిరాహార దీక్ష చేస్తున్న సీనియర్ జర్నలిస్టు రాంబాబుకు జర్నలిస్టు యూనియన్లు మద్దతు తెలిపి ఆయన పోరాటంలో భాగస్వామ్యమై ఇండ్ల స్థలాలు సాధించాలని హితవు పలికారు. ఈ సందర్భంగా రాంబాబుకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేసి విజయం సాధించాలని బొడ్డు బాబూరావు ఆకాంక్షించారు.



## అగ్నికీలలల్లో ముగిసిన జీవితాలు

- టిప్పర్‌ను ఢీకొన్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు
- 14 మంది సజీవదహనం



**టి మీడియా,మార్చి 26,ప్రత్యేక ప్రతినిది:**
ఆంధ్రప్రదేశ్‌లోని ప్రకాశం జిల్లా మార్కాపురం మండలం రాయవరం సమీపంలో గురువారం (మార్చి 26, 2026) ఉదయం జరిగిన ఘోర బస్సు ప్రమాదం రాష్ట్రాన్ని విషాదంలో ముంచేసింది.

### ఘటన వివరాలు

తెలంగాణ రాష్ట్రం నిర్మల్ నుంచి నెల్లూరు వైపు వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు, గ్రావెల్‌తో నిండిన టిప్పర్ లారీతో ఎదురెదురుగా ఢీకొంది. ఢీకొన్న వెంటనే బస్సుకు మంటలు అంటుకుని అగ్నికీలలుగా మారింది. వివరాల్లోకి వెళితే, రాయవరం సమీపంలోని క్వారీల వద్ద ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు, టిప్పర్‌ను ఢీకొనడంతో భారీ ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో రెండు వాహనాల్లోనూ ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో, బస్సులో ప్రయాణిస్తున్న 14 మంది బయటకు రాలేక సజీవదహనమయ్యారు.



### క్షణాల్లోనే మంటలు

ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం, హైదరాబాద్ నుంచి ప్రకాశం జిల్లా పామూరు వైపు వెళ్తున్న బస్సు, రాయవరం క్వారీల వద్ద వేగంగా వస్తున్న టిప్పర్‌ను ఢీకొట్టింది. ఢీకొన్న ధాటికి డీజిల్ ట్యాంక్ పగిలిపోవడంతో క్షణాల్లోనే మంటలు రెండు వాహనాలకు వ్యాపించాయి. మంటల తీవ్రత ఎక్కువగా ఉండడంతో ప్రయాణికులు బయటకు వచ్చేలోపే బస్సు పూర్తిగా అగ్నికి ఆహుతైంది. ప్రమాద సమయంలో బస్సులో సుమారు 40 మంది ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం. గాఢ నిద్రలో ఉన్న ప్రయాణికులు ఒక్కసారిగా జరిగిన ప్రమాదంతో ఉలిక్కిపడ్డారు. కొందరు కిటికీలు పగులగొట్టుకుని బయటపడగా, లోపల చిక్కుకుపోయిన 14 మంది అక్కడికక్కడే మృతి చెందారు. తీవ్రంగా గాయపడిన మరికొందరి పరిస్థితి విషమంగా ఉండడంతో, మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

### రక్షణ చర్యలు

సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం సమీపంలోని మార్కాపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతదేహాలు పూర్తిగా కాలిపోవడంతో గుర్తించడం పోలీసులకు సవాలుగా మారింది. ప్రమాద సమయంలో కొందరు ప్రయాణికులు అద్దాలు పగలగొట్టి బయటకు దూకి ప్రాణాలు దక్కించుకున్నారు. ఒక ప్రయాణికుడు ధైర్యంగా ముందుకు వచ్చి పలువురిని రక్షించినట్లు సమాచారం.

### ప్రభుత్వం స్పందన

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తామని హామీ ఇచ్చి, ప్రమాదంపై పూర్తిస్థాయి విచారణకు ఆదేశాలు జారీ చేశారు.

### ప్రమాదానికి కారణాలు

ప్రాథమిక సమాచారం ప్రకారం అతివేగం, మలుపు వద్ద వాహనం నియంత్రణ కోల్పోవడం వంటి కారణాల వల్ల ప్రమాదం జరిగి ఉండొచ్చని అధికారులు భావిస్తున్నారు.

## అమరావతికి చట్టబద్ధత

త్రిసభ్య ధర్మాసనం రాజధానికి అనుకూలంగా తీర్పు ఇస్తే రైతులు వాళ్లు వెళ్లే సమయంలో పూలు చల్లి వీడ్కోలు పలికారని గుర్తుచేశారు.

### వడ్డెర సొసైటీలకు మైనింగ్ లీజులు

వడ్డెర సొసైటీలకు మైనింగ్ లీజులకు రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. దీంతో మరో యువగళం హామీని మంత్రి లోకేశ్ నెరవేర్చారు. తాము కులవృత్తి చేసుకుని జీవనోపాధి పొందేందుకు ప్రభుత్వ కొండ పోరంబోకు భూముల్లో మైనింగ్ లీజులు ఇవ్వాల్సిందిగా పాదయాత్ర సమయంలో వడ్డెరలు లోకేశ్?ను కోరారు. ఇచ్చిన మాట ప్రకారం వడ్డెరలకు మైనింగ్ లీజులు కేటాయించే అంశాన్ని లోకేశ్ క్యాబినెట్ ముందుకు తెచ్చారు. వడ్డెర సోదరుల సామాజిక, ఆర్థిక స్థితిగతులను పెంచడానికి వడ్డెర సొసైటీలకు మైనింగ్ లీజులను కేటాయిస్తూ క్యాబినెట్ ఆమోదం తెలిపింది. పూర్తిస్థాయి విధివిధానాలతో త్వరలోనే జీవో జారీ చేయనున్నారు.

మృతులకు కేబినెట్ సంతాపం

మార్కాపురం బస్సు ప్రమాదంలో చనిపోయిన వారి కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత?వం 5 లక్షల పరిహారం ప్రకటించంది. గాయపడిన వారికి 2 లక్షల సాయం చేస్తామని తెలిపింది. క్షతగాత్రులకు అందిస్తున్న వైద్యసాయంపై మంత్రులు, అధికారులు పర్యవేక్షించాలని క్యాబినెట్ భేటీలో సీఎం ఆదేశించారు.

## ప్రాంతీయ నాయకుడి అవగాహన కూడా లేదు

ఆర్ఎస్ఎస్‌తో, ఆ తర్వాత జనసంఘ్‌తో, ఇప్పుడు బీజేపీతో పొత్తు పెట్టుకుంటోందని ఆరోపించారు. ఈఎంఎస్ నంబూద్రిపాద్ కాలం నుంచి ఈ విధానం కొనసాగుతోందని తెలిపారు. కాంగ్రెస్, బీజేపీ రెండింటికీ ఒకే విధమైన ఆలోచనా ధోరణి ఉందని వ్యాఖ్యానించారు.

### ఓటమి భయంతో చేస్తున్న ఆరోపణలు

ఇదిలా ఉండగా, ఇటీవల యూడీఎఫ్ ఎన్నికల కార్యక్రమంలో రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కీలక వ్యాఖ్యలు చేశారు. సీపీఎం-బీజేపీ మధ్య రహస్య ఒప్పందం ఉందని ఆరోపించారు. అయితే, వాటికి కూడా విజయన్ ఘాటుగా స్పందించారు. వారు చేసిన ఆరోపణలు రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి భయంతో చేస్తున్న ముందస్తు బెయిల్ లాంటివని విమర్శించారు. కాగా, 140 అసెంబ్లీ స్థానాలు ఉన్న కేరళలో ఏప్రిల్ 9న ఒకే దశలో ఎన్నికలు జరగనున్నాయి. కౌంటింగ్ మే 4న నిర్వహించనున్నట్లు అధికారులు ఇదివరకే పేర్కొన్నారు.

## రాజీవ్ ఆరోగ్యశ్రీని రూ.10 లక్షలకు పెంచాం

నిర్వహణ, గ్రూప్ 1 అధికారులకు అప్పగిస్తామని, ప్రతి కుటుంబానికి జీవిత బీమా అందించేందుకు కొత్త పథకం తీసుకువచ్చామని వివరించారు.

### సూచనలు, సలహాలు ఇస్తే స్వీకరిస్తాం

విదేశాల్లో నిపుణులైన వైద్యుల సేవలను తమ ప్రభుత్వం ఉపయోగించుకోవాలని ఆలోచిస్తుందని రేవంత్ రెడ్డి చెప్పారు. గోషామహల్‌లో 30 ఎకరాల్లో రూ.3వేల కోట్లతో ఉస్మానియా ఆస్పత్రి నిర్మిస్తున్నామని, ఉస్మానియా ఆస్పత్రి పనులు వేగంగా జరిగేందుకు చర్యలు తీసుకున్నామని గుర్తు చేశారు. ప్రతిరోజు మెడికల్, హెల్త్ విభాగాల్లో సవాళ్లు ఎదురవుతాయని, తమ ప్రభుత్వానికి సూచనలు, సలహాలు ఇస్తే స్వీకరిస్తామని తెలిపారు.

### అవసరమైతే మరిన్ని నిధులు ఇస్తాం

విద్యా, పేదల వైద్యం ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని, వైద్యానికి నిధులు కేటాయించి రాష్ట్రాన్ని రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతామని సీఎం తెలిపారు. భవిష్యతులో వైద్యశాఖలో సంస్కరణలు తీసుకురాబోతున్నామని, సభలో సభ్యులు ఇచ్చే సలహాలను స్వీకరిస్తామని, విద్య అందుబాటులో ఉన్నా నాణ్యమైన విద్య లేదని పేర్కొన్నారు. పేదల విద్య, వైద్యం విషయంలో ఒక్క రూపాయి కూడా కోత విధించమని, అవసరమైతే మరిన్ని నిధులు ఇస్తామని హామీ ఇచ్చారు.